# 5

# ముఖ్యమైన శస్త్ర చికిత్స అవసరమైయున్న ఓ సంఘము

## (1 కొరింథీయులకు 5:1-13)

మనము పౌలు కొరింథీలో ఉన్న సంఘమమునకు ఇచ్చిన సూచనలను ఉపయోగిస్తూ ఎట్లు సంఘము యొక్క సమస్యలను పరిష్కరించాలో చర్చించుచున్నాము. సంఘములోని సమస్యలను పరిష్కరించే సమయములో మనము మరింత జ్ఞానము, మరీ ఖచ్చితమైన సమాచారము, అనగా వివాహము వంటి సమస్యల పట్ల ఏవిధమైన జాగ్రత్త వహించవలెను (7వ అధ్యాయము) వంటి సమాచారము అవసరము. వేరే పరిస్థితులలో, సంఘ సమస్యలను పరిష్కరించేటప్పుడు, పౌలు పునరుత్థానమును గూర్చిన విషయమును ఎదుర్కొన్నప్పుడు పౌలు చేసిన విధముగా (15వ అధ్యాయం) మనము కూడా తప్పుడు బోధలను ఖండించవలసివస్తుంది. చాలాసార్లు ఒక మేలైన వైఖరి అవసరమైయుండవచ్చు, ప్రాపంచిక జ్ఞానమును పాటించుచున్న మరియు దానికే విలువనిచ్చుచున్న మనుష్యులు, సంఘ సభ్యులుగా గల సంఘము సమస్యలను తీర్చేటప్పుడు పౌలు ప్రోత్సహించిన విధానమట్టిదే (1-4 అధ్యాయాలు). ఎల్లప్పుడు కూడా సంఘము యొక్క సమస్యలను పరిష్కరించుటకు, కావలసినదేమనగా, ప్రేమపై ఎక్కువ ఒత్తడిని చూపుట. ఈ యొక్క గొప్ప అంశమును గూర్చి పౌలు 13వ అధ్యాయములో ఎక్కువగా విస్తరించి మాట్లాడెను.

కొన్నిసార్లు సంఘ సమస్యలు పరిష్కరించడానికి కఠిన చర్య అవసరమైయుండవచ్చు. 5:1-13లో వ్రాయబడిన సమస్య విషయములో కూడా అట్టిదే అవసరమైయున్నది.

కొరింథీలో ఉన్న సంఘము సమస్యలతో కూడిన సంఘమైయున్నది. మరియు 5వ అధ్యాయములో పౌలుకూడా వాటిలో ఒక సమస్యను గూర్చి మాట్లాడుచున్నాడు. ఒక సహోదరుడు ప్రత్యక్షముగా వ్యభిచారము అనే పాపములో అపరాధియైయుండెను. అది ఎంతటి నీచమైన పాపమనగా అన్యజనులలోకూడా అటువంటిది జరుగదు![1]

ఈ పరిస్థితిని గూర్చి ఏమి చేయాలి? *సంఘము ఈ ప్రశ్నను అడుగవలసినదైయున్నప్పటికి అట్టి సమస్యను అడగట్లేదు.* ఏది ఏమైనప్పటికీ, పౌలు ఆ ప్రశ్నకు సమాధానము చెప్పాడు. కొరింథీలోని శరీరమును (సంఘములలో ఒకరిని ఛేదించాలి) రక్షించుటకు ఆ శరీరములోని సభ్యులను కొరింథీ సంఘములోగల ఈ విచ్చలవిడి వ్యభిచారమనే సమస్యకు సమాధానము "దుర్మార్గుని మీలోనుండి వెలివేయుడి" (5:13).

కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 5వ అధ్యాయము క్రొత్త నిబంధనలోని సంఘమును సరిదిద్దగల క్రమశిక్షణను గూర్చిన మేలైన చర్చను అందించుచున్నది. ఈ విషయంపై దేవుడేమి చెప్పాడో మనము నిశ్చియముగా నేర్చుకొనవలెను. మనము నేర్చుకోవడము మాత్రమే కాదుగానీ దానిని ఖచ్చితముగా ఆచరించాలి. కొన్ని సంఘాలు ఈ సమస్యను సమానముగా ట్యాబ్లెట్లను తీసుకొనుట కాదు, లేదా ఇంజక్షన్ తీసుకోవడము కాదు,

లేదా కొన్ని రోజులు హాస్పిటల్‌లోను గడుపుటకాదు కానీ ఒక పెద్ద శస్త్ర చికిత్స చేయవలెను. అనగా మిగిలిన శరీరాన్ని దాని యొక్క క్షేమకరమైన స్థితికి ప్రమాదము కలుగజేస్తున్న “ఆ దుర్మార్గుని” తొలగించవలెను. అటువంటి వ్యక్తితో సహవాసమును విడిచిపెట్టుటను గూర్చి ఈ వాక్యము భాగము ఏమి చెప్పుచున్నదో గమనించుదము. (2 థెస్సలొనీకయులు 3:6; 1 తిమోతి 6:5; KJV కూడా చూడుము.)

## చెడ్డ ప్రభావమునుండి సహవాసమును విరమించుకొనుట

ఏ వ్యక్తి నుండియైతే సహవాసమును లేదా సాంగత్యమును లేదా సాంగత్యమును విరమించుకోవాలో ఆ వ్యక్తి యొక్క వ్యక్తిత్వమును గూర్చి మనకు ఏమి తెలియును. అతడు ఘోరమైన పాపమును గూర్చి దోషియై యున్నాడు: “ఒకడు తన తండ్రి భార్యను ఉంచుకొన్నాడట” (5:1). ఇంకొక మాటలో చెప్పాలంటే ఒక మనుష్యుడు తన పిన తల్లితో కలసియుండుట ఆమెతో లైంగిక సంబంధమును కలిగియుండుట, ఇట్టిది మోషే ధర్మశాస్త్ర ప్రకారము ఖచ్చితముగా ఖండించవలసిన విషయం (లేవీయకాండము 18:8). కొరింథీవంటి చెడ్డ పట్టణములో ఈ పాపము – అనగా వావివరసల్లేని అను పాపము – అసాధారణమైనది. బహుశ అది అసహ్యామైనది[2] అయియుండవచ్చు. ఏది ఏమనప్పటికి, సంఘములో సహించలేని సమస్య ఇదొక్కటే అని ముగించకూడదు. ఇదే అధ్యాయములో పౌలు ఇంకెవరితో సహవాసమును విరమించుకొనవలెనో ఆ సహోదరులను గూర్చి సూచించాడు (5:11ఎ). ఈ విషయముపై దేవుని యొక్క మాటలు కలవు. కేవలము ఈ వాక్య భాగము మాత్రమే కాదుకానీ ఇతర వాక్యభాగములు మనము సహవాసములో సహించలేని ఇతర పాపములను గూర్చి మాట్లాడుచున్నాయి. ఎవరైతే నూతన నిబంధనలో వ్రాయబడిన సూచనలమేరకు జీవించుటకు తిరస్కరిస్తూ, అవిధేయులై, పాపముతోకూడిన జీవితమును జీవించుచున్నారో అటువంటి వారితో సహవాసమును విరమించుకొనమని 2 థెస్సలొనీకయులు 3:6; 14, 15లలో సహోదరులకు చెప్పబడినది. పాపము చేసి మారుమనస్సు పొందని వారితో సహవాము కలిగియుండకూడదని మత్తయి 18:15–17లో చెప్పబడినది. కాబట్టి, మారుమనస్సు పొందకుండా బహిరంగముగా చేయుచున్న పాపము అటువంటి సభ్యులతో సాంగత్యమును విరమించుకొనుటకు తగిన హేతువును అందించును.

అబద్ధ బోధను గూర్చి ఏమిటి? అబద్ధ బోధకులతో కూడ మనము సాంగత్యమును కలిగియుండకూడదా? ఆసక్తికరమైన విషయమేమనగా కొరింథీ సంఘములో కొంతమంది పునరుత్థానమందు విశ్వాసము లేకుండయుండిరి; అయినప్పటికి పౌలు అట్టి వారితో సాంగత్యము చేయకూడదని చెప్పలేదు. అబద్ధ బోధకులను గూర్చి సంఘము ఎల్లప్పుడు హెచ్చరించబడాలి అన్నట్లు బైబిలు తెలియజేస్తుంది.[3] అబద్ధ బోధకులెవరో గుర్తించాలి,[4] వ్యతిరేకించాలి,[5] నోరు మూయించాలి,[6] మరియు ఆహ్వానించబడకూడదు.[7] ఒక వ్యక్తి అబద్ధ బోధకుడని గుర్తించబడినట్లైతే అట్టివానిని సంఘము బలపరచకూడదు మరియు మాట్లాడుటకు ఆహ్వానించకూడదని సంఘములో ఆజ్ఞాపించబడినది. ఒకవేళ ఒక అబద్ధ బోధకుడు సంఘములో కక్షలు కలిగించి విభేదములు పెట్టించినట్లైతే అట్టివాడు తన పాపాములకు అపరాధియగును.[8] కాబట్టి అట్టిది సంఘము యొక్క క్రమశిక్షణకు లోబడి యుంటుంది. ఏది ఏమైనప్పటికి ఒక వ్యక్తి బైబిల్ విషయములో తప్పుడు దృష్టి లేదా తప్పుడు

అర్థమును కలిగియున్నాడు కాబట్టి అట్టివానితో సాంగత్యము చేయకూడదనే ఎటువంటి సూచనను కలిగియుండదు.

### సహోదరునితో సహవాసమును విరమించుకొనుటలో సరియైన వైఖరి

తరువాత, వాక్యభాగము, ఎవరినుండి సహవాసమును విరమించుకొనవలెనో ఆ సహోదరుని పట్ల సంఘము యొక్క వైఖరిని చూపించుచున్నది. వాస్తవానికి కొరింథీలోని సభ్యులు కలగియుండవలసిన వైఖరికి, వారు కలిగియున్న వైఖరికి మధ్య చాలా వ్యత్యాసమును చూస్తాము. వారు "దుఃఖపడవలసినవారైయుండగా" అతిశయించి "ఉప్పొంగుచున్నారు" (5:2). బహుశ వారు తమ యొక్క "సహనము" లేదా విశాల హృదయును గూర్చి ఉప్పొంగియుండవచ్చు (5:6) లేదా వారు పాపాల పట్ల చాలా దయ, ప్రేమకలిగియుండినవారిగా చెప్పుకొనుచున్నారేమో. మిగతా వారివలే వారు అవే షరతులకు "లోబడి" యుండవలసినదిలేదని నిశ్చయించుకొని సొంతగా, స్వబుద్ధిగా జీవించాలనుకొనియుండవచ్చు. వారియొక్క ఉప్పొంగుట తప్పు. ఒక సహోదరుడు తప్పు చేసినప్పుడు సంఘము దుఃఖపడాలి. ఎందుకనగా, మనము "ఒకరికొకరము సభ్యులము" (ఎఫెసీయులకు 4:25); ఒక సభ్యుని పాపము సహోదరులందరు దుఃఖపడునట్లు చేయును.

అటువంటి వారితో సహవాసమును విరమించుకొనేటప్పుడు మన యొక్క వైఖరి చాలా ప్రాముఖ్యమైనది. మనము తప్పక ప్రేమయనే వైఖరిని కలిగియుండాలి! ప్రేమ మరియు క్రమశిక్షణయనేవి ఒకదానికొకటి వ్యతిరేఖమైనవి కావు. దేవుడు తాను ప్రేమించిన వారినే క్రమ శిక్షణలో క్రమబద్ధీకరించును (హెబ్రీయులకు 12:6). క్రమ శిక్షణయనేది ప్రేమను తెలియజేయు ఒక భావన.

మనము సహవాసమును విరమించుకొన్న ఆ సహోదరులు తిరిగి వచ్చినట్లైయితే అటువంటి వారిపట్ల మనవైఖరి ఏమైయుండవలెను? దానికి సమాధానము 2 కొరింథీయులకు 2:5-8లో వ్రాయబడినది[9]: చాలా స్పష్టముగా, చూసినట్లైయితే కొరింథీలో ఉన్న సంఘము ఒక సభ్యుని పట్ల ఆ విధమైన క్రమశిక్షణ చర్యను తీసుకోవడము జరిగింది, ఫలితముగా ఆ సభ్యుడు మారుమనస్సు పొందాడు. అతడు అత్యంత దుఃఖభరితుడు కాకుండ చూసుకొనునట్లు ఆ సంఘ సభ్యులు అతని యెడల ఉన్న ప్రేమను రూఢిపరచుకొనవలనని కోరబడినారు. పాపములో నివసించుచున్న ఓ సహోదరుడు ప్రభువు చెంతకు తిరిగివచ్చినప్పుడు – మనము అతని క్షమించి తప్పిపోయిన కుమారుని తండ్రి సంతోషముతో చేర్చుకొనినట్లు (లూకా 15:11-24) అతనిని కూడా చేర్చుకొవలెను.

### అట్టివారితో సహవాసమును విరమించుకొను విధానము

సహవాసమును విరమించుకొను సమయములో తీసుకొనవలసిన చర్యను గూర్చి దేవుడు ప్రత్యేకముగా తెలియజేసాడు. పాపము చేసినవారిలో మనకు గల సహవాసమును విరమించుకొనుటయే మొదటి మెట్టు కాదని మనము తప్పక గుర్తుంచుకొనవలెను. అతని వద్దకు వెళ్ళి అతను తిరిగి ప్రభువు చెంతకు తీసుకొని రావటానికి అతనియొద్దకు వెళ్ళవలెనని ఇతర వాక్య భాగములు తెలియజేస్తున్నాయి (గలతీయులకు 6:1; యాకోబు 5:19, 20).

మత్తయి 18:15-17 అట్టి సహోదరునితో సహవాసమును విరమించుకొనుటను గూర్చిన మూడు మెట్లు: (1) పాపము చేసిన సహోదరుని వద్దకు క్రైస్తవుడు వ్యక్తిగతముగా వెళ్ళవలెను; అతడు మారుమనస్సు పొందునట్టు ప్రేరేపించుటకే ఈ సందర్శనంలోని ఉద్దేశం. అతడు మారుమస్సు పొందినప్పుడు, అతనిని క్షమించవలెను. "నీవు సహోదరుని సంపాదించుకొందువు" కాబట్టి ఆ క్రియ ముగుస్తుంది. (2) ఆ క్రైస్తవుడు అతని వ్యక్తిగతముగా కలసినప్పటికిని ప్రయోజనము లేకుండినట్లైతే అతడు ఇద్దరు ముగ్గురు సభ్యులతో మరల అతనిని వ్యక్తిగతముగా కలుసుగొనుటకు ప్రయత్నించవలెను. మరలా అతను యిలా వెళ్ళడానికి గల మొదటి లక్ష్యం అతనికి మారుమనస్సు పొందునట్లు చేయడము. అలాగే రెండవది, ఈ విషయములోని వాస్తవాలను స్థిరపరచుటకై ఉద్దేశించాలి. అతడు మారుమనస్సు పొందనట్లైతే అతడు క్షమించబడవలెను. ఒకవేళ "అతడు విననియెడల" అప్పుడు మూడవ మెట్టు అవసరమైయున్నది. (3) "సంఘమునకు తెలియజెప్పవలెను." అయితే ఇప్పుడు కూడా కారణము కేవలము అట్టి సహోదరుని యొక్క మారుమనస్సు కోరవలెను. ఎంతకాలమైతే అతడు సంఘము మాటవినునో అప్పుడు అ గద్దింపు అతని యొక్క ఆత్మను రక్షించును అతడు ఒకవేళ సంఘము మాట వినకపోయిన, లేదా సహోదరుని యొక్క మాటగాని లేదా ఇద్దరు, ముగ్గురు సాక్షుల మాట గాని వినడంలేదో సహోదరుల ప్రోత్సాహమును నిరాకరించిన అట్టి సహోదరుడు సహవాసమునుండి వెలివేయబడాలి.[10] క్రైస్తవులు అట్టి సహోదరునితో కలసియుండరాదు. అన్ని మెట్లు విఫలమైనవి కాబట్టి అట్టివానిని సహవాసమునుండి తొలిగించుటయే చివరి మెట్టు.

మనము అట్టి చర్యను చేసేటప్పుడు, మనము తీసుకున్న ప్రతి చర్యలో మనోహరమైనవాటిని గుర్తించవలెను. అపొస్తలులు మనతో ఉన్నారు, మనము వారి యొక్క తీర్పును బట్టి వ్యవహరించుచున్నామని గుర్తించుకొనవలెను (1 కొరింథీయులకు 5:3, 4). అంతేగాక సంఘమంతయు కూడా మనతో దీనిలో పాలుపుచ్చుకొనుచున్నది (5:4). ఇది కేవలము పెద్దలు, లేదా సువార్తికులచే చేయబడినది కాదు కానీ సంఘమంతటిచే చేయబడిన క్రియ. ఇది యేసు క్రీస్తు యొక్క అధికారము లేదా శక్తివలన జరిగినది (5:4). "అట్టి వానిని సాతానుకు అప్పగింపవలెను" (5:5). బహిరంగముగా జరిగినది, ఏ సహోదరునితోనైతే సహవాసమును విరమించుకొన్నదో అట్టివాడు ఇక ఎన్నడును సంఘములో ఒక సభ్యునిగా పరిగణించబడడని సంఘము బహిరంగముగా ప్రకటిస్తుంది. సాతానుడు అట్టి మనుష్యుని యొక్క జీవితము తన స్వాధీనములోనికి తీసుకున్నాడు, అట్టివానితో సహవాసమును తుంచుకొనుట వలన సంఘము ఆ స్థితిని గుర్తించగలుగుతుంది.[11]

ఒక సహోదరునినుండి సహవాసమును విరమించుకొనుట - సంఘము క్రమముగా జరిగించవలెను! మిగిలిన వాటన్నిటికంటె వాస్తవాలను తప్పక స్థాపించవలెను. ఎటువంటి పక్షపాత భావానికి స్థానముండరాదు (ఉదాహరణకు, సంఘ నాయకుల కుంటుంబాలు యితరులకంటే ఎక్కువగా చులకనగా చూడకూడదు) సంఘ సభ్యులు పాపము చేసిన వ్యక్తిని వ్యక్తిగతముగా కలవాలి. సంఘమంతయు దీనిలో పాల్గొనాలి, సంఘ సభ్యుని యెడల ప్రేమ మరియు సంఘము కొరకు ప్రేమ కలిగియుండుటయే ఇట్టి చర్య యొక్క ఉద్దేశమైయుండవలెను (చిన్న చిన్న ఫిర్యాదులవలనైన కక్ష సాధింపు చర్యయైయుండరాదు). ఏదిఏమైనప్పటికి, పాపము చేసిన వ్యక్తి మారుమనస్స పొందుట కొరకై చూడవలెను.

కొన్నిసార్లు ఒక సమస్య కొరకై సంఘము తీసుకొను క్రమశిక్షణాచర్యలు అది పరిష్కరించిన సమస్యలకంటే మరిన్ని సమస్యలను సృష్టిస్తాయి. దాదాపు అన్ని సమయాలలో కూడ ఇటువంటిది జరిగినప్పుడు అది బైబిలు యొక్క నియమావళిని పాటించక సొంత విధానాలను ఆచరించుటవలనే ఇట్టి వైఫల్యము సంభవించింది.

### సహవాసమును విరమించుకొనుటకు గల కారణాలు

సహవాసమును విరమించుకొనుటకు దేవుడు కూడా కొన్ని ప్రత్యేక కారణాలు యిచ్చియున్నాడు. కనీసం రెండు కారణాలనుబట్టి అవిధేయులైన పాపులతో సహవాసమును విరమించుకొనవలెను.

*మొదటి, క్రమబద్ధమైన క్రమశిక్షణయనేది వ్యక్తి యొక్క బాగుకొరకు – అనగా అతడు రక్షించబడాలని (5:5).* "శరీరేచ్ఛలు నశింపచేయుట" అనగా "తన జీవితముపై ఆధిపత్యమును సాధించిన శరీరేచ్ఛలను నాశనము చేయుట."[12] "యేసు దినమందు వారి ఆత్మ రక్షించబడునట్లు" అను మాట పరలోకములో తన ఆత్మ అంతిమముగా రక్షించబడుటను గూర్చి సూచించుచున్నది.

*రెండవదిగా, అట్టి సహోదరునితో సహవాసమును విరమించుకొనుటయనేది సంఘము యొక్క శ్రేయస్సు కొరకైయున్నది (5:6-8).* "పులిసిన పిండి కొంచెమైనను ముద్దంతయు పులియజేయును" (5:6). పాపము చేసిన వ్యక్తి యొక్క పాపము సంఘమంతటిపై ప్రభావము చూపగలదు; గద్దించబడని ఏ పాపమైనా సరే సంఘముపై చెడు ప్రభావాన్ని చూపగలదు. అబద్ధ బోధకుని అనుసరించుటవలన సంఘమును నాశనము చేయు విభజనలు కలుగచేయును. పాపము చేయువాని యొక్క చెడ్డ మాదిరిని ఇతరులు అనుసరింతురు – లేదా సభ్యులు – "అతడు దానిని చేయగలిగినప్పుడు, నేనునూ దీనిని చేయగలను" అని చెప్పే అవకాశము కలదు.

బహిరంగముగా చేయుచున్న పాపమును సంఘములో సహించుట ప్రజలు మేము కూడా పాపము చేయవచ్చును అనుకొనుటకు దారితీయును. అప్పుడు సంఘమనేది సమాజములో హేళనకు మరియు ఎగతాళికి గురియగును. క్రైస్తవులు కానివారు కూడా "ఆ సంఘమువారు, ఆ విధమైన ప్రవర్తనను అంగీకరించినట్లైయితే నేను ఎన్నటికి అటువంటి సంఘములో పాలిభాగస్వామ్యము కలిగియుండకుందును" అని చెప్పవచ్చును. ఇంకా చెడ్డదైన స్థితి ఏమనగా, "వారు అటువంటి పాపములను అంగీకరించినప్పుడు, నేను కూడా దానిలో సభ్యుడనగుదును – అప్పుడు నేను నాకు ఇష్టము వచ్చినట్లు జీవించవచ్చు, అయినప్పటికి మంచి మనస్సాక్షిని కలిగియుందును" అని కొందురు అనుకొవచ్చును.

మనము, "మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులి పిండిని తీసిపారవేయుడి. ఇంతేకాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను. గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండి తోనైను కాకుండ నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో పండుగ ఆచరింతము" (5:7, 8). మనము జరుపుకొనే పులియని రొట్టెల పండగ ప్రభురాత్రి భోజనమును సూచించుచున్నది. అలాగైనట్లయితే, వ్యతిరేకించబడిన లేదా నిందింతుడైన సభ్యుడు సహవాసమునుండి తొలగించబడిన తరువాత, మనము "నిష్కాపట్యమునను మరియు సత్యమునను" ప్రభువు

బల్లను ఆచరించవచ్చునని పౌలు చెప్పుచున్నాడు. మనము "దుర్మార్గత్వమును అలాగే దుష్టత్వమును" తొలగించినప్పుడు మాత్రమే ఇది సాధ్యము.

సంఘములో క్రమశిక్షణయనేది వాస్తవముగా సంఘము యొక్క వృద్ధిని ప్రోత్సహించుచున్నది. దేవుడు అననీయ మరియు సప్పీరా అనే ఇద్దరు సభ్యులపై క్రమ శిక్షణా చర్యను తీసుకొన్న తరువాత "సంఘమంతటికిని, ఈ సంగతులు వినినవారికందరికిని మిగుల భయము కలిగెను"; "పురుషులును స్త్రీలును అనేకులు మరియెక్కువగా విశ్వాసులై ప్రభువు పక్షమున చేర్చబడిరి" (అపొస్తలుల కార్యములు 5:11, 14). సంఘము దానియొక్క సభ్యులు పాపము చేసినప్పుడు వారిపై క్రమశిక్షణ చర్యలను తీసుకోవటములోని నమ్మకత్వమును బట్టి బయట వారు సంఘమునకు ఆకర్షితులయ్యే అవకాశము కలదు. క్రీస్తును సేవించాలి అనుకునే ప్రజలు ఆ క్రీస్తుకు తమ్మును తాము నమ్మకముగా సమర్పించుకున్న – సంఘములో సభ్యులు కావాలనుకుంటున్నారు.

## సహవాసమును విరమించుకొనట వలనైన పర్యవసానము

ఒకనితో సాంగత్యమును విరమించుకొనిన తరువాత అతడు అనగా ఆ సాంగత్యమును కోల్పోయిన వాడు ఎలా ఆదరించబడతాడు? సాధారణముగా, మనము అతనితో "సాంగత్యము చేయరాదు" (కలసియుండరాదు) (5:9); "మనము అతనితో కలిసియుండము" (KJV). 5:10–13లో, పౌలు కొరింథీయుల కొరకు ఒక అపోహను స్పష్టము చేసెను. ఆయన వారికి ఇంతకుముందు వ్రాసిన లేఖలో చెడ్డవారితో సహవాసమును కలిగియుండరాదు అని చెప్పియున్నాడు. అయితే వారు లోకములోని చెడ్డవారితో కలిసియుండరాదేమో అనుకొనిరి. అటువంటి దారిలోగల సంబంధాన్ని పూర్తిగా తొలగించుకోవడమనేది అసాధ్యమని పౌలు చెప్పాడు (5:10). అలాగే మన చుట్టూ ఉన్నవారికి తీర్పుతీర్చుట, లేదా ఖండించుటయనేది కూడా సరియైనది కాదు, దేవుడే వారికి తీర్పుతీర్చువాడు (5:12, 13). అవును ఇక్కడ పౌలు యొక్క బోధ లేఖనముచే సమర్థించబడినది, ఏవిధముగాననగా, "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి" (2 కొరింథీయులకు 6:14) అని చెప్పుచూ "దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపును" (1 కొరింథీయులకు 15:33) అని హెచ్చరించుచున్నాడు.

ఏదిఏమైనప్పటికి, ఈ పత్రికలో 5:19వ వచనములో జ్ఞాపకముచేయపడినట్లు,[13] పౌలు లోకములో ఉన్న వారిని గూర్చి మాట్లాడుటలేదు; ఆయన సంఘములో ఉన్న వారిని గూర్చియే మాట్లాడుచున్నాడు కాబట్టి ఈ భావముతో చూచినట్టయితే సంఘమనేది తీర్పునకు లోనైయుంది.

ఎవరినుండియైతే, మనము సాంగత్యమును విరమించుకొన్నామో ఆ సహోదరునితో సాంగత్యముపై గల షరతులు అసలు క్రైస్తవుడు కానీ వానితో సాంగత్యము విషయములో ఆ షరతులు పెట్టియుండలేదు. సాంగత్యము ఏ మేర తిరస్కరించబడాలో మనము 11వ వచనములో చూడగలము: కొరింథీయులు కనీసము వారితో కలసి భోజనము కూడా చేయకూడదు. ఈ విధానమును పరిశీలించినట్టయితే మొదటి శతాబ్దములో క్రైస్తవుల మధ్య ఎంత సన్నిహితముగలదో తెలుస్తుంది. కలసి భోజనము చేయుటయనేదే వారికి ఒక ఆచారము లేదా సాంప్రదాయము; సాంగత్యము విరమించుకొనుట యొక్క ప్రభావము తెలియటానికి లేదా దీనివలననైన బాధను అనుభవించాలంటే నేడు మనము ఖచ్చితముగా

ఒకనితో ఒకరము చాలా సన్నిహితముగా కలసిమెలసియుండాలి. ఒకవేళ సంఘ సభ్యులు ఎన్నడును కలసిమెలసి భోజనము చేయకపోతే సాంగత్యమును కోల్పోయే ఆ పాపము చేసిన సహోదరునికి దానివలన ఏమి తెలియును లేదా అది అతనికి ఎట్టి బాధను కలిగించును? కలిసి భోజనము చేయుటయనేది ఐక్యతను తెలియజేస్తుంది. క్రీస్తు శరీరములో భాగముగా ఉండుటవలన క్రైస్తవులు అనుభవించుచున్న ఈ సాంఘిక అన్యోన్యత పాపము చేసినందున సహవాసమునుండి తొలగించబడిన ఒకనికి అందించకూడదు.[17]

సాంగత్యము విరమించుకొనబడిన తరువాత – క్రమశిక్షణా చర్య తీసుకొనబడిన సహోదరునికి మరియు సంఘములో గల ఇతర సభ్యులకు గల సంబంధము విభిన్నమైనది, ఇంతకు ముందు క్రమశిక్షణ చర్య తీసుకొనబడిన సహోదరుడు తన తోటి క్రైస్తవులతో మంచి సన్నిహిత సంబంధమును ఇంతకుముందు వారు భోజనము చేసేవారు, ఏదిఏమైనప్పటికి, ఇప్పుడు అతడు ఇక ఎన్నటికి తమతోపాటు తమ విందులకు ఆహ్వానించబడడు.

పాపము చేసిన వ్యక్తితో కలిసిమెలసి యుండకూడదు అని పౌలు చెప్పినప్పటికిని, ఆయన “ఎవడైనను లోబడని యెడల అతనిని కనిపెట్టి, అతడు సిగ్గుపడు నిమిత్తము అతనితో సాంగత్యము చేయకుడి; అయినను అతనిని శత్రువుగా భావింపక సహోదరునిగా భావించి బుద్ధిచెప్పండి” (2 థెస్సలొనీకయులకు 3:14, 15). “సహోదరునిగా భావించి బుద్ధిచెప్పుడి” అని పౌలు చెప్పిన మాటలు, క్రమశిక్షణా చర్యలు తీసుకొనబడిన సహోదరునితో “కలిసిమెలసి యుండకూడదని” చెప్పిన పౌలు సూచనలను దృఢపరచుచున్నది. అయితే కొన్ని పరిస్థితులలో మనము వారితో కలసిమెసియుండవచ్చు. ఉదాహరణకు వారికి బుద్ధిచెప్పడానికి మనము వారి ఇంటికి వెళ్ళవచ్చు.

## ముగింపు

కొన్నిసార్లు సమస్యలతో సతమతమౌతున్న సంఘము కొరింథీయులకు చేయమని ఆజ్ఞాపించబడినదానిని చేయవలెను అనగా, దుష్టులైన సంఘ సభ్యునితో సాంగత్యమును విరమించుకొనవలెను. అటువంటి సంఘమునకు యివ్వగలిగిన ఒక మంచి సలహా ఏమనగా “దానిని చేయండి!”

ఒక వ్యక్తి డాక్టర్ దగ్గరకు వెళ్ళి అతనికి క్యాన్సర్ ఉన్నదనే నిర్ధారణ చేసిన ఒక ఉదాహరణను గమనించుదాము. “నీకు క్యాన్సర్ ఉంది” అని అతనికి చెప్పబడింది. మనము క్యాన్సర్‌ను తొలగించవచ్చు కానీ దానికి ఒక పెద్ద శస్త్రచికిత్స అవరము. అది కొంత ఖరీదైనది, సమయము అవసరము – మరియు నొప్పితో కూడినది. ఏదిఏమైనపపటికి, “నీవు ఆ ఘోరమైన శస్త్ర చికిత్సకు బదులు, రోజుకు ఒక ట్యాబ్లెట్ మరియు విశ్రాంతి అవసరమని నేను సిఫార్సు చేయుచున్నాను” అని చెప్పినప్పుడు, “రోగి ఏమని చెప్పును”? అతడు ఖచ్చితముగా వ్యతిరేకించును; మరియు “ట్యాబ్లెట్ గూర్చి మరియు విశ్రాంతి గూర్చి మాట్లాడకండి; నాకు శస్త్ర చికిత్స కావాలి, నేను ఖర్చును మరియు నొప్పిని భరించి నా ప్రాణాన్ని కాపాడుకుంటాను!” అంటాడు.

అదేవిధముగా, సంఘము యొక్క క్రమశిక్షణను పాటించుట చాలా కష్టము. సమయము అవసరము, మరియు నొప్పితోకూడినది. ఏదిఏమైనప్పటికి, అది సంఘము యొక్క ప్రాణమును కాపాడును – బాధ కలిగినప్పటికిని సంఘమంతయు నశించుటకంటే – ఒక

## సూచనలు

[1]కొరింథీలో ఉన్న సంఘమును అవమానపరచుటకు 1వ వచనము కొంచెము అతిశయోక్తి అని కొందరు విశ్వసించుచున్నారు. (Richard E. Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary [Joplin, Mo.: College Press Publishing Co., 1995], 126.) [2]"తల్లిదండ్రులు పిల్లల మధ్య దారితప్పటయనేది రోమా ప్రపంచమంతట నిషేదించబడినది. [ఇది] దాదాపు అన్ని జాతుల వారు చాలా భయంకరమైనదిగా ఎంచుదురు." (Craig S. Keener, *The IVP Bible Background Commentary–New Testament* [Downers Grove, Ill.: InterVarsity Press, 1993], 461-62). అయితే లోకులు అటువంటి పాపమును గూర్చి చాలా భయంకరమైనదిగా భావించినట్లు ఒయిడిపస్ అనువాడు అనగా ఎవరైతే తన తండ్రిని చంపి తన తల్లిని పెండ్లి చేసుకున్నాడో వానిని గూర్చిన పౌరాణికములో వ్రాయబడినది. కొంత కాలము తరువాత అతడు తన తల్లినే పెళ్ళి చేసుకున్నాడని తెలుసుకొని తననుతాను గ్రుడ్డివానిగా చేసికొనెను, అతని తల్లి ఆత్మహత్య చేసుకొనెను, అతడు బహిష్కరించబడెను. ఒయిడిపస్ కథలో కొంత భాగము కొరింథీలో జరిగినదేమో. [3]మత్తయి 7:15; 2 పేతురు 2:1; 1 యోహాను 4:1 చూడుము. [4]ఉదాహరణకు రోమీయులకు 16:17 ఈ విధముగా చెప్పుచున్నది: "సహోదరులారా మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి." [5]2 తిమోతి 2:24-26 వచనములు చూడుము. అపొస్తలుల కార్యములు 15వ అధ్యాయములోను మరియు తన ఇతర పత్రికలలోను వ్రాసిన విధముగా అపొస్తలుడైన పౌలు అబద్ధ ప్రవక్తలను మరియు అబద్ధ బోధను వ్యతిరేఖిస్తునే ఉన్నాడు. [6]"[పెద్దలైన వారు] హితబోధ విషయమై జనులను హెచ్చరించుటకును ఎదురాడువారి మాట ఖండించుటకును శక్తిగలవాడగునట్లు ఉపదేశమును అనుసరించి నమ్మదగిన బోధను గట్టిగా చేపట్టుకొనువాడునై యుండవలెను" (తీతు 1:9బి-11). వారు మొట్టమొదటిగా వారి యొక్క బోధను ఎదిరిస్తూ, రెండవదిగా సంఘములో బోధించునట్లుగా అట్టివారిని అనుమతించకుండ, సంఘపెద్దలే వారిని ఖండిం చవలెను. ఒకవేళ వారు పట్టువదలకుండా వ్యక్తిగతముగా బోధిస్తూ సంఘమును విడదీయుటే లక్ష్యముగా కలిగియున్నట్లైయితే అట్టివారు క్రమశిక్షణ చర్యకు లోనగుదురు. [7]2 యోహాను 7-11. [8]అటువంటి బోధకుడు కక్షలు మరియు సంఘములో విభజన కారకుడై అపరాధియగును (గలతీయులకు 5:20); ఆ పాపమునుబట్టి అతడు సంఘమునుండి బహిష్కరించబడును. [9]కొంతమంది 2 కొరింథీయులకు 2:5-8లోని పౌలు మాటలను ఈ కథకు ముగింపు మాటలుగా చూచిరి. [10]మారుమనస్సు పొందని "సహోదరుని" గూర్చి యూదులతో మాటాలడుతు యేసు క్రీస్తు: "అట్టివారిని అన్యజనులుగాను సుంకపు పన్ను చేసేవానిగా ఉండనివ్వుడి" అని చెప్పాడు. యూదులు అట్టివారితో కలిసియుండలేరు.

[11]సహోదరునితో సాంగత్యము విరమించుకొనుట అనేది స్థానిక సంఘము దాని యొక్క సభ్యుని పట్ల తీసుకొను చర్య. క్రొత్త నిబంధన, ఒక సంఘము వేరొక సంఘముతో సాంగత్యమును విరమించుకొనుట లేదా, ఒక సంఘము వేరొక సంఘములోని సహోదరనితో గల సాంగత్యమును తుంచుకొనుటను గూర్చి ఉదాహరణలు అందించుట లేదు. [12]శరీరేచ్ఛలను చంపుట అపరాధి చంపుటయని అర్థంకాదు. పాత నిబంధన గ్రంథములో ఇశ్రాయేలీయులు కొన్ని పాపములను బట్టి మరణ శిక్షను అనుభవించుట జరిగింది. కానీ ఆత్మీయ ఇశ్రాయేలీయులు - సంఘమునకు మరణ శిక్షను క్రొత్త నిబంధన ఎక్కడ సూచించలేదు, అట్టి విశేష అధికారము అధికారులకు అప్పగించబడినది (రోమీయులకు 13:1-4). మారుమనస్సు పొందని సంఘూలను దేవుడే శిక్షించును. [13]"నా పత్రికలో మీకు వ్రాసియుంటిని ..." అని 9వ వచనం అంటుంది. [14]సంఘమునకు సంబంధించని కారణాలనుబట్టి యితర సంఘ సభ్యులతో క్రైస్తవుల అన్యోన్యత - ఉదాహరణకు, వారు ఒకే స్థలములో పని లేక వ్యాపారమును నిర్వహిస్తున్నందున - సహవాసమును విరమించుకొనుట బాధించదు.